నూతన తారలారా! మోసపోకండి

కాగడా


12 పేజీలు ఆగస్టు 25'64 20 పై.

సంపుటి 1 సంచిక 12

9 th Year of Publication (New Series)

బాకీలతో సహా వెంటనే పైకం పంపని ఏజంట్లకు వచ్చే సంచిక నుంచి కాపీలు నిలుపుజేయబడతాయి. — మేనేజర్ కాగడా

ఆదుర్తి కిచ్చిన దస్తావేజు; ఎవరు కళాకారులు; ఎవరు శిక్షార్హులు?



ఎడిటోరియల్

ఎవరు శిక్షార్హులు?

దేశం మరో ఆగస్టు 15 ఉత్సవాన్ని జరుపుకుంది మొన్న నే. గత పదిహేడేళ్ళ ఉత్సవాలకూ దీనికీ ఒక తేడావుంది. ఇన్నేళ్ళుగా సాగుతున్న అరాజకం' అవినీతీ యింక సాగవన్న విశ్వాసం యీ సంవత్సరం ఏర్పడింది ప్రజానీకంలో' ప్రజల క్షుద్బాధలకూ ఆర్థిక దుస్థితులకూ మూలకారణాలు యీ రెండే అని గుర్తించి వాటిమీద దండయాత్ర ప్రారంభించిన ఘనుడు యీనాటికి కేంద్ర మంత్రివర్గంలో వెలుగులోకి వచ్చారు. ఆయన శ్రీ గుల్జారీలాల్ నందా.

కన్నబిడ్డల్లో కొంతమంది నీచులూ దుర్మార్గులూ వుండవచ్చు. కానీ తండ్రికి అందరూ ఒకలాగే కనుపిస్తారు. అందర్నీ ఒకలాగే ఆదరిస్తాడు. బాధవుంటే మనస్సులోనే పడతాడు. స్వర్గీయ శ్రీ నెహ్రూ ఆ దృష్టితోనే కావచ్చు, తనువున్నంతకాలమూ అరాజకవాదుల మీదా అవినీతిపరుల మీదా దృష్టినిగుడ్చలేకపోయాడు. ఇప్పుడాయనలేడు. కన్నకొడుకులైనాసరే అవితినీతి పరులైన నాడు శిక్షార్హులేనన్న భారతజన వాక్యాన్నీ న్యాయాన్నీ మనస్సుకుపట్టించుకున్నారు శ్రీ నందా. పంజాబు ముఖ్యమంత్రి పట్టుబడ్డాడు. మధ్య ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఖండించబడ్డాడు. ఇంకా ఎంతోమంది—ఎన్నో చేను మేసే కంచెలూబయట పడుతున్నాయి. నందా పేరు దశదిశలా అవినీతులకు సింహస్వప్నంగా మారు మ్రోగుతోంది. యిది యీసంవత్సరం ఘనత. ప్రజల్లో కలిగిన విశ్వాసం.

ఇది చూసి స్వర్గీయ శ్రీ నెహ్రూ కుమార్తె - ప్రస్తుత సమాచారశాఖా మంత్రిణి యీర్ష్యపడవుంటే అలా పడవలసినపనిలేదని గుర్తించాలి. పదిహేడేళ్ళుగా కుళ్ళుతున్న అవినీతికుళ్ళుకు యీరోజున శ్రీ నందా ధర్మమా అని డ్రైనేజీలు ఏర్పడుతుంటే - దహనప్రక్రియలు ప్రారంభమైతే ఆనందించవలసింది పోయి "అవినీతుల్ని" సమర్థించడానికి పూనుకోవడంతో ఆమెభారతజాతి తనమీదవుంచిన సానుభూతినీ ఆదరాన్ని నమ్మకాల్ని దూరంచేసుకుంటోందని విచారించక తప్పదు. "యీవిడస్వభావమిదా? యిలా ఎదురు తిరిగిందేమిటి?" అని జనానీకం విస్తుబోతోందంటే అందు కావిడకు యీదేశపు అసలు పరిస్థితులు అర్థం కాలేదనే అనవలసివుంటుంది. నిత్యమూ ఢిల్లీ, లండన్, రోమ్, పారిస్, అమెరికా మహానగరాల్లో కార్లలో బ్రహ్మాండమైన భవనాలలో అశేషపరివారం మధ్య తిరిగే యీ "రాజకుమారి"కి యీ దేశంలో సాగుతున్న అరాజకం అవినీతి ఎంతటిస్థాయిలోవున్నాయో తెలిసే అవకాశం లేదు. వుండదు. తనకు తెలియకపోగా నందా ప్రయత్నాలీన్నీ ఉద్యమాన్నీ తూర్పారబట్టడానికి ప్రయత్నించడం భరించరాని విషయం. "నెహ్రూపోయారు, ఆయన కుమార్తెమంత్రివర్గంలో వుండాలి" అని సానుభూతితో ఆశించిన ప్రజానీకం యీరోజున "యీమెను మంత్రివర్గంలోకి తీసుకోవడం పొరబాటయిందేమో" అని బాధపడడం జరుగుతోంది.


"ఏదేశంలో అవినీతి లేదు?" అని ప్రశ్నించిందొక చోట! "ఏ ఆడది పతివ్రత?" అని ఒక సినిమా తార అడిగినట్టుగా! "అవి నీతి అనే గావు"కేకలతో కొంతమంది గోరంతలు కొండంతలు చేస్తున్నారు" అని వాపోయిందామె! కొండంత అవినీతి యీ దేశంలో గోరంత . మంచిని కూడా మిగల్చడంలేదని ఆమె గ్రహించాలి.

"అవి నీతి పరులు ఎంత శిక్షార్హులో - గోరంత అవినీతిని కొండంతగా చిత్రించేవారు కూడా (నందాకూడా కావచ్చు! అంతటి శిక్షార్హులేనని హెచ్చరించిందామె యీ దేశాన్ని! మంచిదే - కాని యిందుగల దందులేదని సందేహం లేకుండా ఎందెందు వెదకి చూచిన నందందే కనిపించు అవినీతి భూతాన్ని సమర్థిస్తూ ప్రజాభ్యుదయానికి అడ్డుతగిలే వాళ్ళు అందరికంటె ముందు శిక్షార్హులౌతారన్న విషయాన్ని కూడా ఆవిడగమనించాలి.

ఏ కారణాలూ, ఏ పరిస్థితులూ భారతసమాచార మంత్రిణిని యీ ప్రతిఘటనకు పురికొల్పాయో ఎవరికీ తెలియవుగాని దీనిని బట్టి ప్రజాభ్యుదయవాదిగా వినుతికెక్కుతున్న నందాకు కేంద్రంలోనే శత్రువులు బయులుదేరి బలపడుతున్నారని తోచక మానదు. యీ బలమే గెలిచి - నందా ప్రయత్నాలే వీగిపోతే యింక మనకు పురోగతి వుండదు. కాంగ్రెస్‌కు వచ్చే ఎన్నికల తర్వాత మనుగడ వుండదు. సమర్థులైన నాయకులకు తగిన వత్తాసుయిచ్చి ప్రజాకంటకులైన అవినీతులకు గుణపాఠం నేర్పవలసిన బాధ్యత యిప్పుడు ప్రజలమీద ఎంతైనా వుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు నిద్రపోతే దేశానికి మరికొన్నేళ్ళపాటు "అవినీతి" పీడతప్పదు. యీ సంవత్సరపు మా స్వాతంత్ర్య సందేశంయిదే.

వివాహ బంధం

భరణీవారి యీ చిత్రం రీ-రికార్డింగు కూడా పూర్తి అయి విడుదలకు సిద్ధమౌతోంది. భానుమతీ - రామారావు నటనలో పోటాపోటీలు పడి కథను కదం త్రొక్కించారట. నాగయ్య బాలయ్య ప్రభాకరరెడ్డి పద్మనాభం సూర్యకాంతం వాసంతి హరనాథ్ తదితరం తారాగణం. రచన పిచ్చేశ్వరరావు. దర్శకుడు శ్రీరామకృష్ణ.



పాఠకుల లేఖలు

శకుంతల — సావిత్రి!!

'అర్యా! నాగేశ్వరావును నొప్పింపక రామారావుకు కోపం తెప్పింపక తెలివిగా తప్పుకుంటున్నారు! కృష్ణకుమారి మీమీద వేసిన స్కాండల్స్ నేనూ విన్నాను! ఒదిలెయ్యండి ఆమెను. కాగడా రెగ్యులర్ గా రావాలి. ప్రముఖ నటీ నటులు కాస్త కళ్ళు తెరిచి తమ చుట్టూవున్న తోటివారికి సహాయం చెయ్యడం మంచిది. దేశంలో విరాళాలు యివ్వకపోయినా బాధలేదు. శకుంతలగా సావిత్రిని వెయ్యడం కాళిదాసుకు అపచారం. శాంతారాంను చూసైనా ఆ కథ మానేస్తే బాగుంటుంది......'

హెచ్. శ్రీనివాసరావు-విశాఖ

రామారావుకు జేజేలు

గత రెండు సంచికలుగా చదివి సినిమా తారల ప్రవృత్తిని కృష్ణకుమారినిబట్టి అర్థంచేసుకున్నాను. కాగడా ఆమె గురించి ఎంత పబ్లిసిటీ యిచ్చిందీ యీ పదేళ్ళుగా మీ పాఠకులు చూస్తూనే వున్నారు. ఇంత అల్పస్థాయికి దిగుతుందని ఎలా అనుకోగలం! కృతఘ్నతకు మారుపేరు ఆమె...మంచి తరుణంలో సాంఘిక సంక్షేమానికి లక్ష రూపాయలిచ్చిన శ్రీ రామారావు గార్కి అభినందనాలు

కె. సుబ్బారావు-రాజోలు

...లక్ష రూపాయలంటే మాటలు కాదు. రామారావుగారి త్యాగానికి మనఃపూర్వక నమోవాకాలు......

ఐ. హరనాథ్-హైద్రాబాద్

ఎన్. టి. ఆర్. లక్ష రూపాయల విరాళం ప్రజల్లో మంచి ఆనందాన్ని కలిగించింది. ప్రతిచోటా మెచ్చుకుంటున్నారు.

ఎస్. వి. రావు-విజయవాడ

రామారావు లక్ష రూపాయల విరాళం! అంతటి హృదయమున్నవాడు గనుకనే కాగడాగానీ పత్రికాలోకంగానీ ఆయన్ను సదా మెచ్చుకుంటుంది అని గ్రహించారిప్పుడు చాలామంది పాఠకులు........

ఆర్. ఎస్. ఎన్. మూర్తి-కాకినాడ

అగ్గిపిడుగు

అమోఘంగా వుంది. పూర్వపు అపూర్వ సహోదరులకంటె బాగున్నది. రామారావు ద్విపాత్రాభినయం అనన్యసాధ్యమనవచ్చును. సెక్సు తారగా రాజశ్రీ యువకుల్ని మత్తెక్కించి వదిలింది. కృష్ణకుమారికూడా బాగుంది. కాని రాజశ్రీ ఆమెను మింగి కూర్చుంది. అందరూ బాగుందంటున్నారు చిత్రాన్ని. వంద రోజులు పోవచ్చు...

ఎస్. ఎ. మూర్తి-అమలాపురం

అగ్గిపిడుగు చిచ్చరపిడుగులా వుంది. రామారావు నటన, రాజశ్రీ సెక్స్‌పీల్స్ జనాన్ని ఆకర్షిస్తున్నాయి.

ఏచూరి-కాకినాడ

ఇదీ ఒక ప్రత్యేకతే!

నిర్భయత్వానికి నిజాయితీకి రచనాపాటవానికీ మారుపేరు కాగడా... ఒకసారి చదివితే మరచిపోలేడు పాఠకుడు. ఇంతవరకూ సినిమాలకు యిలాంటి పత్రిక రాలేదు. ఇందులో ముఖ్య శీర్షిక ఏది? అని వెతుక్కోనక్కర్లేదు. ప్రతి పేజీ, ప్రతివాక్యమూ ముఖ్యమే. ఎక్కడా ఎందునా చదవని దొరకని సమాచారం వుంటుంది. మీ రచనా వైఖరి మెదడుకు మేత. సకాలానికి అందితే మీపత్రికధాటికి ఏదీ ఆగదు. కాని ఒక్క సంతోషం. రోజుకో పత్రికగా పేర్లు మారడంలేదు. ఒక ప్రత్యేకతే!

రోహిణీకుమార్ - విజయవాడ

సమదృష్టి కావాలి

రాక రాక - అనుకోకుండా వచ్చేస్తూవుంటుంది కాగడా. వచ్చిన మర్నాటికి నిలవదు. వచ్చే కాపీలులాయర్లకూ లెక్చరర్లకే చాలడంలేదు! ఆరోజు బజారుకు వెళ్ళకపోతే మాపని దండగే... పోతే నాగేశ్వరావును శంకించవలసిందిలేదనీ, శంకించవలసింది నిర్మాతల చిత్తశుద్ధినేననీ గత కాగడా ఢంకా బజాయించడం బాగుంది. నాగేశ్వరావు కొంత వరకూ అనవసరవిషయాల ప్రసక్తి మాని సమదృష్టిని ప్రదర్శించాలి.

ట్. విశ్వనాథ శర్మ-విశాఖ

ఆదుర్తికి బిరుదు

జూలై కాగడా... అన్నీ బాగున్నాయి. ముఖ్యగా 'హత్యలు 831-మరి సన్మానాలు!' 'రాజమండ్రి పొగడ్తలు' పట్టణంలో ఒక్క పెట్టున అలజడి రేపివేశాయి...... యీ నెల ౭వ తేదీని ఆదుర్తి సన్మానం జరిగింది. అక్కినేని అధ్యక్ష పీఠం అధివసించగా సావిత్రి ప్రారంభం చేసింది. సన్మాన కమిటీ అధ్యక్షులు దేవత రామమోహనరావు అక్కినేని నాగేశ్వరరావు అనడానికి బదులు పొరబాటున 'ఆదుర్తి నాగేశ్వరావు' అనడంతో సభ గొల్లుమంది! ఆదుర్తికి దర్శక సామ్రాట్టు - అని బిరుదిచ్చింది సన్మాన కమిటీ. సావిత్రి ఆవిష్కరించిన సన్మానసంచికలో సంగీత దర్శకుడు కె వి. మహాదేవన్' "నన్ను తెలుగు ప్రేక్షకులకు పరిచయంచేసి -

(తరువాయి ౭వ పేజీలో)

ఆదుర్తికి సన్మానం; నాగేశ్వర్రావు సింహనాదం!

(ఆగస్టున 3 న దర్శకుడు ఆదుర్తి సుబ్బారావుకు రాజమండ్రీ ఘనసన్మానం చేసింది. ఆదుర్తి రాజమండ్రీవాడు. పువ్వుపుట్టగానే పరిమళించింది 'అమర సందేశం'లో. అప్పట్లో ఆదుర్తిని దర్శకుడుగా వేసుకున్న ఆనిర్మాతలు నాగేశ్వర్రావును కథానాయకుడుగా పెట్టుకుందామనుకుని అకారణంగానే విఫలమయారు. అమరసందేశం తర్వాత ఆదుర్తిని అన్నపూర్ణ పిల్చింది. ఆదుర్తి ప్రజ్ఞకు శ్రీ మధుసూదనరావు చాకచక్యం-అరికసితీజోడయాయి. ఇప్పుడు ఆదుర్తి చాలా గొప్పవాడయాడు - ఆయన్ను సన్మానించడం తన ధర్మం - గర్వం-అనుకుంది రాజమండ్రి. అన్నీ యేర్పాటయాయి.

"నేను చాలా గొప్పవాణ్ణి" అని ఒక్కపెట్టున సింహనాదం చేశారు శ్రీ నాగేశ్వర్రావు. ఆదుర్తి సన్మానంలో నాగేశ్వర్రావు గొప్పదనంప్రసక్తిరాదు. ఆదుర్తిని సన్మానించిన జనం నాగేశ్వర్రావు "గొప్పవాడు" కాదనరు. కాని నాగేశ్వర్రావు ఏమనుకున్నాడో ఏమో దిక్కులు పిక్కటిల్లేలా "నేను చాలా గొప్పవాణ్ణి" అని సింహరవముట్టంక్కించాడు!

ఆ సింహనాదానికి రాజమండ్రీ ఉలిక్కిపడి ఒక్కసారి చేష్టలుడిగింది. ఆదుర్తికంగారు పడ్డాడు. ఆరేబియా సముద్రంలో పెనుతుపాను చెలరేగింది. ఒక గ్రీకు నౌక తలక్రిందులు కావలసి కొంచెంలో బయటపడింది. గోవాలో బాంబులు పగిలాయి. ఢిల్లీలో కొంపలు కూలి జనం చచ్చారు. రాజమండ్రీ నాగేశ్వర్రావును నువ్వే "గొప్పవాడి" వని ఒప్పుకుంది. ముందు "నీకే సన్మానం" అంది. "ఆదుర్తి గొప్పవాడు అని తర్వాతనే అంటా"ంఅంది. యీ ఒప్పందం సక్రమంగా సజావుగా గొప్పగా అమలు జరిగింది. నాగేశ్వర్రావుకు అనుకున్నట్టుకాకుండా ముందురోజే ముందే ఘనంగా సన్మానం జరిపించారు. తర్వాత ఆదుర్తి స్వతస్సిద్ధమైన గొప్పతనాన్ని శ్లాఘించారు. అన్నీ బాగా ప్రశాంతంగా జరిగాయి. ఆదుర్తి సన్మాన సంచికను వెలుపర్చారు కమిటీ వారు. అందులో నటీనటులంతా వ్యాసాలు వ్రాశారు. అందరూ ఆదుర్తి ఘనతను - వ్యక్తిత్వాన్ని సరళంగా శాంతంగా కీర్తించారు. నాగేశ్వర్రావు "నేను చాలా గొప్పవాణ్ని" అని మరిచిపోకుండా హెడ్డింగుపెట్టుకుని ఆదుర్తిని గురించి - మంచిభావ ఏరి - మంచిభావాలను తెచ్చుకుని వ్రాశాడు, మీకోసం పునర్ముద్రిస్తున్నాం. యిక చదవండి-ఎడిటర్)

"నేను చాలా గొప్పవాణ్ణి"

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు

నేను చాలా గొప్పవాణ్ణి—

అని రొమ్ము విరిచి చెప్పుకోగల అధికారం, అర్హత గల గొప్పవారు కొద్దిమందే వుంటారు

అలా చెప్పే ధైర్యం గల వారు ఇంకా కొద్ది మంది.

ఆ ధైర్యం ఉండి కూడా, ఆ మాట అనకుండా ఉండగల సంస్కారం గల వారు మరీ కొద్ది.

వారిలో ఆదుర్తి సుబ్బారావుగారు ఒకరు.

ఇంతా అనడం గురించే. అనుకోడం గురించి కాదు. ఆ సంగతి చెప్పాలంటే, "నేను చాలా గొప్పవాణ్ణి" అని ఆయన చాలా గట్టిగా అనుకుంటాడు. ఆ మాట అలా అనుకోని వాడు కళాకారుడే కాడేమో. కవిగాయక కళాకారు లందరికీ ఈ అహంకారం లేకపోతే వాళ్లు కళాసృష్టి చేయలేరు. చేసినా కాంట్లో ధీమాబదులు మెతకదనం కనిపిస్తుంది. నేను అహంకారం అన్న మాటని ధైర్యంగా వాడడానికి కారణం: మీరు దానిని ఆత్మ విశ్వాసం అని సవ్యంగా అర్థం చేసుకుంటారన్న నమ్మకమే.

సుబ్బారావుగారి గురించి గట్టిగా మాట్లాడే అధికారం నాకు చాలావుంది. ఆయన దర్శకత్వం వహించిన చిత్రాలలో ఎక్కువ చిత్రాలకు నేనే పని చేశాను. ఆయన నావాడు.

ఒకపుడు ఒక పెద్దమనిషి - ఆయన పేరు సుబ్రహ్మణ్యంగారని గుర్తు - ఈ మాటే ఇంకో ధోరణిలో అడిగారు. "ఏమండీ 'మీ' ఆదుర్తిగారు మీ వాడా" అన్నారు.

"మీ ప్రశ్నలోనే ఉందేమో మీరు కోరే జవాబు' అన్నాను నేను.

"మీరు నాగేశ్వరరావు అనిపించుకున్నారు" అన్నారాయన నవ్వి.

"డొంక తిరుగుడుగా జవాబిచ్చానా ఫరవాలేదు... మేమిద్దరం దగ్గర బంధువులం. మా యిద్దరిదీ ఒకటే కులం - ఇద్దరం కళారాధ కులం" అన్నాను నేను.

సుబ్బారావుగారు నాకు ఆప్త మిత్రుడు, ఆత్మబంధువూను. సమర్థులయినవాళ్లే నాకుమిత్రులు అవుతారన్న ఒక అహం వుంది. అందువల్ల ఆయన సమర్థుడని ప్రత్యేకించి చెప్పనక్కర లేదు. చెప్పుకోవలసినది ఆయన ఇద్దరు మిత్రుల అందమైన కలయిక అని. సామర్థ్యానికి సరసతకు మేళవింపు అని. పైకి ఎంత కులాసాగా, హుషారుగా చిలిపిగా, అల్లరిగా, కుర్రవాడుగా కనిపిస్తాడో అంత ఎత్తయిన మనిషి. లోతైన మనసు. నిండైన హృదయం. ఆయన చిలిపితనం సీరియస్ నెస్ - నాకు తెలుగు మాట కుదరలేదు మన్నించాలి - ఈ రెండూ పాలూ నీరూ కలిసినట్టు కలిసి వుంటాయి. కొత్తలో సెట్ మీద అల్లరిచేస్తూ, పనిచేస్తూ, చేయిస్తున్నపుడు అంతా నవ్వులాటే అనుకున్నాను. కాని రెండు రోజులు పని చేశాక తెలిసింది - ఇదే నిజం కాదు. ఆయన మనసులో ఉంది... అని,

పదిమంది కలిసి పనిచేసే సినిమా లాటి పరిశ్రమలో ఇది నిజంగా అద్భుతమైన శిల్పం అనిపించింది నాకు. బెదురు లేకుండా అందరూ హుషారుగా పని చేస్తారు. హద్దువచ్చినచోట గౌరవం యిచ్చి పుచ్చుకుంటారు. ఆదుర్తి సుబ్బారావుగారిది, సహజంగానే ఎదటివారి మాటకి అభిప్రాయానికి గౌరవం యిచ్చి ఆలోచించే స్వభావం. అయితే తన అభిప్రాయాన్ని మరింతగా గౌరవించుకోవడం ఆయన ప్రత్యేకత. ఆత్మగౌరవం అన్నమాటకి ఆయన చాలా మంచి ఉదాహరణ. నిజమైన ప్రతిభ గలవారికీ జీవిత పురోగమనంలో అడ్డదారిలో వెళ్ళకుండా, అవకాశాలనిచ్చేన లెక్కకుండా అన్నీ కష్టపడి నేర్చుకుంటూ, కష్టసుఖాలు సమానంగా చవిచూస్తూ క్రమక్రమంగా వృద్ధికివచ్చే వ్యక్తులలోనే ఈ లక్షణాలు నిలుస్తాయని నా అభిప్రాయం. సుబ్బారావుగారి కథ ఇదే.


ఆయన కామెరా ప్రాసెసింగ్ శాఖలలో పనిచేశాడు. తరవాత ఎడిటింగ్ శ్రద్ధగా నేర్చుకున్నాడు. ఎడిటర్ గా పేరు గడించాడు. తరవాత డైరెక్టరయ్యాడు.

ఎడిటింగ్ తెలిసిన దర్శకుల దగ్గర పనిచేయడం అంటే నాకు చాలా ఆనందం. వాళ్ళకి ఏం తీసినా లెక్కగా తూకంగా నడుస్తుంది. లయబద్ధంగా ఉంటుంది. నిర్మాతకు డబ్బు, నటులకు టెక్నీషియన్లకు శ్రమ, కాలం వృథా కావు. అనుకున్నది అనుకున్నట్లు రూపు ధరిస్తుంది. ఈ విద్యలో సుబ్బారావుగారు అత్యంత సమర్థుడు. పోతే అభిరుచులలో నాకాయన దగ్గర అనుకుంటా. మితి, గమనవేగం, చురుకుదనం నాకు ఇష్టం. ఆయనకు ప్రాణం. ఆయనది జెట్ స్పీడు. అలాగని దూకుడు కాదు.

మూగమనసులు చిత్రంలో సన్నివేశాలను 'వేగం' అనలేం. అయినా ఆ కథకు తగిన వేగం అది. దానికి తగిన మితి అది. మనకన్న ముందుగా ఆయన చిత్రం అంతటినీ దర్శిస్తేతప్ప, దర్శనీయంగా తీసే దర్శకుడు కాలేడు.

ఈవాళ ఆయన దర్శకుడుగానేకాక, బాధ్యతగల నిర్మాతగా కూడా మంచి పేరు తెచ్చుకుంటున్నారు. తేనెమనసులు చిత్రంద్వారా ఒక్కసారిగా పన్నెండుగురు కొత్త నటులను చిత్రసీమకు బహూకరించ సంకల్పించారు. మంచిమనసులు, మూగమనసులు చిత్రాలలాగా అదీ బహుళ జనాదరణ పొంది ఘన విజయం సాధించాలనీ అన్నపూర్ణా ద్వారా నాకు పరిచితులై మిత్రులైన 'మా ఆదుర్తిగారు' అఖిల భారత స్థాయిలో అగ్రగణ్యులు కావాలనీ మనసారా ఆకాంక్షిస్తున్నాను.

'మూగమనసులు' విజయాన్ని పురస్కరించుకుని మీ అందరితోపాటు నేనూ ఒక ప్రేక్షకుడిగా ఆయనను మరోసారి అభినందిస్తున్నాను. *



గొప్పవాళ్ళకు నమ్మకంలేని "పుణ్యాణ్ణి" ఆశీర్వదించి గొప్పవాడవుతాడన్న అమర సందేశాన్నిచ్చారు ఆరోజుల్లో శ్రీ డి. బి. నారాయణ, ఎస్. భావనారాయణలు. ఆనాటి ఫోటో!



ఆదుర్తి గొప్పతనాన్ని రాష్ట్రపతి బహుమానించారు... చాలా గొప్పవాడు అన్నారు జనం...

అగ్గిపిడుగు

ఆంధ్రదేశపు అన్ని కేంద్రాల నుంచీ ఘన విజయవార్త కాగడాకు. విఠలాచార్య విజయధ్వజం మరింత మరింత రెపరెపలాడుతోందట. సాంఘికాలు అక్కడ సాంఘికాలే తప్ప పోటీకావు అంటారు మద్రాసు జనం. కాని అగ్గిపిడుగు దెబ్బ డాక్టర్ చక్రవర్తికి గట్టిగా తగినట్లు పాఠకులు వ్రాస్తున్నారు. రామారావు ద్విపాత్రల పోషణ అని తర" మట. "రాజశ్రీ సెక్సుతారగా నిలబడి రాజసులోచన స్థానాన్ని ఆక్రమించి" నట్లు ప్రశంశలు, 'ముక్కామల నటన అద్భుతంగా" వుందట "విలన్ గానూ - హాస్యంలోనూ రాజనాల శ్రోత్రపంధాలు త్రొక్కారు" "పముఖ నటుడితో తీసిన యీ చిత్రం మరీ ప్రముఖంగా పోతోంది"

KAGADA AUGUST '64 Regd. No. M. 7567
Certified by the Registrar of News Papers. The Ministry of I. B, Govt. of India as No. R. N. 8223 57

కాగడా సమీక్ష:

దాగుడుమూతలేనా!

విజ్ఞానమూ వినోదమూ మేళవించబడ్డ మెచ్చుకైన చిత్రం. సరోజాదేవి లావణ్యాలతో శారద తారుణ్యాల పోటీ మరీ చూడ ముచ్చటలు. రమారావు ఆశయాల పాత్ర, మహాదేవన్ సంగీతమూ మనస్సును హత్తుకుంటాయి. టైటిల్ ట్రిక్స్, ఆదుర్తి ఘనత చూడండి. మరోసారి చూడవచ్చు.

— ఎడిటర్

తోటలో పిల్ల కోటలో రాణి!

విఠలాచార్య పథంలో పురోగమిస్తున్న ఎస్. భావనారాయణ నిర్వహణలో పూర్తికావచ్చిన గౌరీ ప్రొడక్షన్స్ వారి చిత్రమిది. వీరి గత చిత్రం బంగారు తిమ్మరాజు 50 రోజులు విజయవంతంగా నడిచి చక్కని లాభాల్ని మిగిల్చింది సంస్థకు. యీ చిత్రంలో కూడా అతి చక్కని జానియర్ సుందరాంగులచే ఎన్నుకున్నారు భావనారాయణ. రాజశ్రీ, వాణిశ్రీ, సాధనలు కథను పసందుగా నడుపుతున్నారు. ఎల్. విజయలక్ష్మి మాత్రం ప్రత్యేకాకర్షణ. కాంతారావు, రాజనాలా కొత్త రీతులు చూపుతున్నారు. కథమీద నిర్మాతలకూ విన్నవారికీ మంచి నమ్మకంవుంది గనుక యిది కూడా విడుదలైన తర్వాత నిర్మాతల్ని మరో అడుగు ముందుకు నడుపగలదు. రచన వీటూరి. సంగీతం కోదండపాణి. దర్శకుడు విశ్వం. అక్టోబరు విడుదల.

వినోదం పన్ను రద్దు

విడుదల కానున్న గుజరాతీ చిత్రం అఖండ సౌభాగ్యవతికి గుజరాతీ ప్రభుత్వం వినోదంపన్నును రద్దుచేసింది. గుజరాతీలో ఎక్కువగావున్న ఆడవారి ఆత్మహత్యలను ఆధారం చేసుకుని "ఆత్మహత్య పాపమని" నిరసిస్తూ తరుణోపాయాన్ని చూపిందట యీ చిత్రం. దీని మీద మంచి ప్రశంశలు వస్తున్నాయి గనుక తెలుగు నిర్మాతలు చూసి అవసరమనుకుంటే తెలుగులో తీయవచ్చును.

Edited & Published by K.Kameswara Sarma at 3 Sundaram Iyer t. Madras 17 and Printed by V.Kuppuswamy Chetty at Bharatamata Press, Anderson St., Madras 1